# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 64 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మే | సోమవారం | 2-6-2025 | వెల : .రూ. 5.00




## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

–జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:– 9705770909 సంప్రదించండి.


## నేడు తెలంగాణ రాష్ట్ర
# అవతరణ దినోత్సవం

**'జై తెలంగాణ' నినాదంతో కదం తొక్కిన సబ్బండవర్ణాలు**




- వలసవాదుల దోపిడీపై గర్జించిన ఉద్యమ గుమ్మం
- మలిదశ ఉద్యమంలోనూ మడమతిప్పని పోరాటం
- ఉద్యమానికి ఊపిరిలూదిన ఉమ్మడి జిల్లా పోరుబిడ్డలు
- కేసీఆర్ దీక్షతో స్వరాష్ట్ర సాకారం.. పులకించిన పురిటిగడ్డ

**ఖమ్మం, జూన్ 01(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

'మా నిధులు మాకే.. మా ఉద్యోగాలు మాకే..' అనే నినాదంతో తెలంగాణ ఆకాంక్ష తొలికేకను ప్రతిధ్వనించింది ఉమ్మడి ఖమ్మం జిల్లా. వలసవాదుల దోపిడీకి వ్యతిరేకంగా గొంతెత్తి గర్జించింది. సీమాంధ్ర పాలకవర్గాల ప్రాంతీయ వివక్షపై పిడికెళ్లెత్తింది. నాలుగున్నర కోట్ల ఆకాంక్షకు పురుడు పోసింది. తొలి దశ, మలి దశ ఉద్యమాల్లో మడమతిప్పని పోరాట పటిమను ప్రదర్శించింది ఉద్యమ ఖిల్లా. అమరుల త్యాగాలను గుండెలకత్తుకున్న ఖమ్మం మెట్టు.. స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని పోరు చేసింది. తెలంగాణ ఉద్యమ చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచింది. సీమాంధ్ర పాలకుల వివక్షకు, వలసవాదుల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాల ఖిల్లా

-మిగతా 2 లో



### ఆపరేషన్ సిందూర్‌ను
## కూడా వదల్లేదు..

- టీఎంసీకి గట్టి గుణపాఠం చెప్పాలి
- మమతా బెనర్జీపై అమిత్‌షా ఫైర్

**న్యూఢీల్లిజూన్ 01(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

ముస్లింల ఓటు బ్యాంకు కోసమే ఆపరేషన్ సిందూర్ ( వక్ఫ్ సవరణ చట్టాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం ద్వారా ఈ దేశంలోని తల్లులు, సోదరీమణులను అగౌరవపరుస్తున్నారని తప్పుపట్టారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మహిళలంతా ముఖ్యమంత్రికి, టీఎంసీకి

-మిగతా 2 లో



### 3,700 దాటిన
## కరోనా కేసులు

- కొత్తగా 360 మందికి పాజిటివ్
- కొవిడ్‌తో మరో ఇద్దరి మృత్యువాత

**న్యూఢిల్లీ**

దేశంలో కరోనా వైరస్ క్రమంగా కోరలు చాస్తున్నది. కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. జూన్ 1 ఉదయం 8 గంటల సమయానికి దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 3,758కి పెరిగింది. వీటిలో అత్యధికంగా కేరళలో 1400 కేసులు, మహారాష్ట్రలో 485, ఢిల్లీలో 436 కేసులు ఉన్నాయి.విడ్‌తో గత 24 గంటల్లో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఒకరు కేరళకు చెందినవారు కాగా, మరొకరు కర్ణాటకకు చెందినవారు. కొవిడ్ కారణంగా ఈ ఏడాది ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 28కి పెరిగింది.

## స్వయంపాలన స్ఫూర్తి కొనసాగాలి

- ప్రజల్లో ప్రభుత్వం విశ్వాసం నింపాలి
- ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

**హైదరాబాద్, జూన్ 01(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలని రాష్ట్ర ప్రభుత్వానికి బీఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శాంతియుతంగా

-మిగతా 2 లో





## స్వీయ ప్రశంసలు ఆపాలి

**ప్రధానిపై కాంగ్రెస్ చీఫ్ విమర్శలు**


**బెంగళూరు**

స్వీయ ప్రశంసలు మాని శత్రువులపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి సూచించారు. బెంగళూరులో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ ప్రసంగాల గురించి ప్రస్తావించారు. మోడీ ఎన్నికల ప్రచారం నుండి తప్పుకోవాలని కోరారు. మోడీ వ్యాఖ్యలపై స్పందించడం తనకు ఇష్టంలేదని, కానీ అధికారంలో ఉన్న వారు నోరు అదుపులో పెట్టుకోవాలనేదే తన అభ్యర్థన అని అన్నారు. ప్రధానమంత్రి ఇటీవలి బహిరంగ ప్రకటనలు, రాజకీయ కార్యకలాపాలపై ఖర్గే ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికల ప్రచారల నుండి తప్పుకుని దేశంపై దృష్టి


-మిగతా 2 లో

### 5న మంత్రివర్గ
# సమావేశం

**కీలకాంశాలపై చర్చించనున్న రాష్ట్ర క్యాబినెట్**



- పూర్తిస్థాయి పరిశీలన తర్వాతే యువ వికాసం జాబితా
- మంత్రివర్గంలో చర్చించాకే ఉద్యోగుల సమస్యలపై నిర్ణయం



**హైదరాబాద్‌జూన్ 01(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని ఈనెల ఐదున నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఆదివారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన మంత్రులతో భేటీ అయ్యారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులు, వాన కాలం పంటల సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసం తదితరాంశాలపై మంత్రులు ఈ సందర్భంగా సీఎంకు నివేదిక సమర్పించారు. మే 29, 30 తేదీల్లో జిల్లాల్లో పర్యటించిన మంత్రులు ఈ నాలుగు అంశాలపై

-మిగతా 2 లో



## మస్క్‌కు ట్రంప్ షాక్

- ఎలన్ సహచరుడి నామినేషన్‌కు నో

**వాషింగ్టన్**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన సలహాదారు ఎలన్ మస్క్‌కు షాక్ ఇచ్చారు. నాసా అధిపతిగా మస్క్ సూచించిన బిలియనీర్ జేర్డ్ ఐసాక్‌మాన్ నామినేషన్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఐసాక్‌మాన్ 'పూర్వ సంబంధాల'ను కూలంకషంగా సమీక్షించిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చానని శనివారం రాత్రి ట్రంప్ తెలియజేశారు. కాగా ఈ నిర్ణయం వెనుక ట్రంప్ ఉద్దేశమేమిటో స్పష్టంగా తెలియడం లేదు. వివరణ కోరుతూ శ్వేతసౌధానికి ఈ-మెయిల్ పంపగా సమాధానం రాలేదు. 'ఐసాక్‌మాన్ పూర్వ సంబంధాలను కూలంకషంగా సమీక్షించిన తర్వాత నాసాకు నేతృత్వం వహించేందుకు ఆయన నామినేషన్‌ను వెనక్కి తీసుకుంటున్నాను' అని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదికలో తెలిపారు. త్వరలోనే నూతన

-మిగతా 2 లో




## పోలీసు సేవా పతకాలు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

**9 మంది పోలీసు కు శౌర్య పతకం**

**హైదరాబాద్ జూన్ 01(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

నేడు తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని . రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. రాష్ట్రంలోని పోలీసు శాఖలో విశిష్ట సేవలందించిన అధికారులను గుర్తించి ప్రభుత్వం గౌరవించింది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఈ ఏడాది మొత్తం 25 మంది పోలీసు సిబ్బందికి పతకాలు లభించాయి. వీరిలో 9 మంది శౌర్య పతకం ను పొందగా,

-మిగతా 2 లో

## కేటీఆర్ యూకే పర్యటన సక్సెస్

**బీఆర్‌ఎస్ యూకే సెల్ నేతలతో మీట్**



- తెలంగాణ విజయాలను వివరిస్తూ పెట్టుబడులను ఆహ్వానిస్తూ మీటింగ్స్
- బ్రిడ్జ్ ఇండియా సదస్సుకు హాజరు
- పెట్టుబడులు పెట్టాలంటూ విజ్ఞప్తి
- భారీగా తరలివచ్చిన అభిమానులు
- లండన్ నుంచి డాలస్‌కు పయనం
- నేడు డాలస్‌లో బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొననున్న కేటీఆర్

**హైదరాబాద్ జూన్ 01(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యూకే పర్యటన జయప్రదమైంది. ఐదురోజుల పాటు ఇంగ్లండ్‌లో పర్యటించిన ఆయన పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ సాధించిన విప్లవాత్మక విజయాలను వివరించారు. అధికారం లేకున్నా విదేశీగడ్డపై తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్తూ ఇండియాలో పెట్టుబడులు పెట్టాలని, అందులో తెలంగాణను బెస్ట్ చాయిస్‌గా ఎంచుకోవాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. ఆదివారం డాలస్‌కు పయనమయ్యారు. అక్కడ సోమవారం నిర్వహించనున్న తెలంగాణ

-మిగతా 2 లో

# నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

(మొదటి పేజి తరువాయి)

ఖమ్మం జిలా 'జై తెలంగాణ' అంటూ తొలికేక పెట్టింది. నిధులు, నీళ్లు, నియామకాల్లో వివక్షను తట్టుకోలేక 1969లోనే 'జై తెలంగాణ' అంటూ గర్జించింది. స్వరాష్ట్రం, స్వపరిపాలన కోరుతూ ప్రత్యేక రాష్ట్రం నినాదానికి పురుడుపోసింది. ఈ క్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎందరో ముద్దుబిడ్డలు రక్త తర్పణం చేశారు. వీరుల త్యాగాలను పుణికిపుచ్చుకున్న పురిటిగడ్డ పోరుబిడ్డలు.. మలిదశ ఉద్యమంలోనూ మడమతిప్పలేదు. విద్యార్థులు, మేధావులు, కార్మికులు, కర్షకులు, ఉద్యమ పార్టీల నేతలు, కార్యకర్తలు నాటి పోలీసుల నిర్బంధాలను లెక్కచేయలేదు.

ఉద్యోగులు కూడా సీమాంధ్ర పాలకుల బెదిరింపులను పక్కన పెట్టి.. భావితరాల కోసం జీవితాలనే (కొలువులనే) పణంగా పెట్టి అలుపెరగని ఉద్యమాలు చేశారు. ఉద్యమ సారథి కేసీఆర్ కూడా ఆమరణ దీక్షకు పూనుకున్నారు. తెలంగాణలోని సబ్బండ వర్గాలూ ఆయనకు వెన్నుదన్నుగా నిలిచాయి. ఫలితంగా చివరకు పార్లమెంటు సాక్షిగా తెలంగాణ బిల్లు ఆమోద ముద్ర వేసుకుంది. 2014 జూన్ 2న స్వేచ్ఛావాయువులతో స్వరాష్ట్రం అవతరించింది. పోరాటాల పురిటిగడ్డ పులకించిపోయింది.

**తెలంగాణ తొలికేక ఖమ్మానిదే..**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వంతో విప్లవ భావజాలాన్ని పుణికి పుచ్చుకున్న ఖమ్మం బిడ్డలు.. ఉద్యోగాల్లో జరుగుతున్న అన్యాయంపై తిరుగుబాటు జెండా ఎత్తారు. 'జై తెలంగాణ' అంటూ తొలికేక పెట్టారు. ప్రాంతీయ వివక్ష, ముల్కీ, నాన్‌ముల్కీ అంశంపై 1969 జనవరి 8న తెలంగాణ ముద్దుబిడ్డ అన్నాబత్తుల రవీంద్రనాథ్ ప్రత్యేక నినాదంతో జెండాను భుజానికెత్తుకున్నారు. ఖమ్మం గాంధీచౌక్‌లో అత్యంత ప్రజాస్వామ్య పద్ధతిలో ఆమరణ దీక్షకు పూనుకున్నారు. ఖమ్మానికే చెందిన సింగరేణి ఉద్యోగి కొలిశెట్టి రాందాసు, కైలాస్‌నాథ్, నిమ్మల శంకర్‌రావు, కవిరాజమూర్తి, కోలాహలం వెంకటేశ్వరరావు, వీ రామస్వామి, అర్వపల్లి సుధాకర్, అర్వపల్లి విద్యాసాగర్ లాంటి సహచరులు వెన్నంటి ప్రోత్సహించగా అన్నాబత్తుల రవీంద్రనాథ్ ఒక్కరే.. జనవరి 8 నుంచి 22 వరకు దీక్షను కొనసాగించారు. ఆ పోరాటమే మహోత్తర తెలంగాణ ఉద్యమ సంగ్రామానికి నాంది పలికింది.

**మలిదశ ఉద్యమానికీ పురుడు పోసినం..**

నివురుగప్పిన నిప్పులా ఉన్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన తొవ్వలో తెలంగాణ రాష్ట్ర సమితి (ఇప్పుడు బీఆర్‌ఎస్) అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) ప్రత్యేకరాష్ట్ర ఆకాంక్షను భుజానికెత్తుకున్నారు. 'కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో..' అనే నినాదంతో 2009 నవంబర్ 29న ఆమరణ దీక్షకు దిగారు. దీంతో గడగడలాడిన సీమాంధ్ర పాలకులు కేసీఆర్‌ను అదేరోజు అరెస్టు చేశారు. ఖమ్మంలో సమైక్యవాదం ఎక్కువగా ఉంటుందని, తెలంగాణ ఉద్యమంగా అంతగా ఉండదని భావించిన సీమాంధ్ర పాలకులు ఆయనను ఇక్కడికి తీసుకొచ్చారు. తద్వారా తెలంగాణ ఉద్యమాన్ని అణగదొక్కవచ్చని భావించారు. కానీ వారి భావన తప్పయింది. ఉద్యమసారథిని అరెస్టుచేసి ఖమ్మానికి తీసుకొస్తున్నారన్న విషయం తెలియగానే.. తెలంగాణ శక్తులన్నీ ఏకమయ్యాయి. ఆయనకు అండదండగా నిలిచి తెలంగాణ కాంక్షను చాటిచెప్పాయి.

**గుబాళించిన 'గులాబీ' దండు**

ప్రత్యేక రాష్ట్ర సాధన కోసమే పురుడుపోసుకున్న టీఆర్‌ఎస్ (ఇప్పుడు బీఆర్‌ఎస్).. ఖమ్మం పురిటిగడ్డపై అలుపెరగని పోరాటం చేసింది. సొంతంగా చెప్పుకోదగ్గ బలం లేకున్నా ప్రజల మద్దతును కూడగట్టి రాష్ట్ర సాధనలో తనదైన రీతిలో కొట్లాడింది. తెలంగాణ వాదానికి మద్దతు కూడగట్టింది. అడుగడునా సీమాంధ్ర నేతల విగ్రహాలున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహాలను నెలకొల్పింది. ఉద్యమ గుమ్మాన తెలంగాణ సంప్రదాయ పండుగైన బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది.

**పులకించిన పురిటిగడ్డ..**

రక్త తర్పణాలు, అక్రమ నిర్బంధాలు, అలుపెరుగని పోరాటాల ఫలితంగా 60 ఏళ్ల అనంతరం నాలుగున్నకోట్ల మంది తెలంగాణ ప్రజల స్వప్నం సాకారమమైంది. ఫలితంగా 2014 జూన్ 2న పోరాటాల పురిటిగడ్డ పులకించి పోయింది. దేశ రాజధాని సాక్షిగా దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించింది. తల్లి తెలంగాణను తలుచుకొని సబ్బండ వర్ణాలూ ఆనంద భాష్పాలు రాల్చాయి. స్వేచ్ఛా వాయువులను పీల్చాయి. ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఒకరినొకరు గుండెలకు హత్తుకొని 'జయహెూ తెలంగాణ' అంటూ సెల్యూట్ చేశారు. నాటి నుంచి బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ఏటా జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. కానీ కాంగ్రెస్ పాలనా పగ్గాలు చేపట్టిన ఈ ఏడాదిన్నరలో రెండుసార్లు తెలంగాణ అవతరణ దినోత్సవాలు జరిగాయి. అయినప్పటికీ ఉమ్మడి జిల్లా ప్రజలు స్వచ్ఛమైన ఉద్యమ మాధుర్యాన్ని తనివితీరా అనుభూతి చెందలేకపోతున్నారు.

# 5న మంత్రివర్గ సమావేశం

(మొదటి పేజి తరువాయి)

అధికారులతో సమీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రావిర్భావ వేడుకల ఏర్పాట్లతోపాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితాలు, రెవెన్యూ సదస్సుల నిర్వహణ, వాటి ఏర్పాట్లకు సంబంధించి జిల్లాల వారీగా తయారు చేసిన నివేదికలపై మంత్రులు సీఎంకు వివరించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని వారు తెలిపారు. అనర్హులకు ఈ పథకం అందకుండా చూడాలంటూ పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. అధిక సంఖ్యలో వచ్చిన దరఖాస్తుల స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన తరువాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని, మరింత లోతుగా విశ్లేషించి లబ్దిదారులను గుర్తించాలని సీఎం ఈ సందర్భంగా నిర్ణయించారు. అర్హులకే ఈ పథకం దక్కేలా చూడాలని ఆయన నొక్కిచెప్పారు. ఈ అంశంపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన కమిటీ రిపోర్టును అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే సమర్పించారు. ఆ నివేదికలోని అంశాలను ఆయన సీఎంకు, మంత్రులకు వివరించారు. దీనిపై కూడా మంత్రివర్గంలో చర్చించి, నిర్ణయం తీసుకోనున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని మంత్రులు ఈ సందర్భంగా అభినందించారు.

**ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తాం : సీఎం రేవంత్**

రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రావిర్భావ దినోత్సవం సందర్భంగా సీఎం, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. సరికొత్త విధానాలు, భవిష్యత్ ప్రణాళికలతో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతామని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కవులు, కళాకారులు, ఉద్యమకారులు, ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్‌ను
# కూడా వదల్లేదు..

(మొదటి పేజి తరువాయి)

గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ రాజకీయం చేస్తున్నాయని మమతాబెనర్జీ ఇటీవల ఆరోపించారు. జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలు కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో బీజేపీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి అమిత్‌షా ఆదివారం నాడు మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును మాత్రమే కాకుండా జాతి భద్రతను నిర్ణయించే ఎన్నికలని అన్నారు. బంగ్లాదేశీయుల కోసం దేశ సరిహద్దులను మమతా బెనర్జీ తెరిచిపెట్టారని ఆరోపించారు. చొరబాటుదారులను రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారని, వారిని అడ్డుకోవడం ఆమె వల్ల కాదని, ఒక్క బీజేపీ ప్రభుత్వం మాత్రమే ఆపని చేయగలదని చెప్పారు. సరిహద్దుల్లో బీఎస్‌ఎఫ్ ఆపరేషన్, కంచె కోసం భూములు కేటాయించమని అడిగినా ఆమె కేటాయించలేదని మండిపడ్డారు. అందువల్లే చొరబాట్లు కొనసాగుతున్నాయని ఆరోపించారు. 'అధికారం కోసం, ఓటు బ్యాంకు పెంచుకునేందుకు ఇవన్నీ చేస్తున్నారు. మీ తర్వాత మీ మేనల్లుడు సీఎం కావచ్చు. కానీ ఇదెంతమాత్రం కొనసాగనీయరాదు' అని అమిత్‌షా అన్నారు.

**2026లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే**

బెంగాల్‌లో ఏళ్ల తరబడి కమ్యూనిస్ట్ పాలన నడిచిందని, ఆ తర్వాత 'మా, మాటీ, మానుష్' నినాదంతో మమతాబెనర్జీ అధికారంలోకి వచ్చారన్నారు. అయితే ఆమె నాయకత్వంలో బంగ్లా చొరబాట్లు, మహిళలపై నేరాలు, నేరపూరిత ఘటనలు, బాంబు పేలుళ్ల ఘటనలు పెరిగాయని అమిత్‌షా ఆరోపించారు. మమతా బెనర్జీ పగ్గాలు చేపట్టాక వందలాది మంది బీజేపీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, దీదీని సాగనంపే సమయం వచ్చిందని అన్నారు. పశ్చిమ బెంగాల్ 2026 ఎన్నికల్లో ప్రభుత్వాన్ని బీజేపీ ఏర్పాటు చేస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

# స్వయంపాలన స్ఫూర్తి కొనసాగాలి

(మొదటి పేజి తరువాయి)

పార్లమెంటరీ పంథాలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఉమ్మడి పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసుకున్నామని పేర్కొన్నారు. సకలజనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ, పదేండ్ల అనతికాలంలోనే తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుకొన్నామని వివరించారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని వర్గాల ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా సాగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకొని అమలు చేయాలని సూచించారు. తెలంగాణ మరింత ప్రగతిని సాధిస్తూ, పాడి పంటలతో వర్ధిల్లుతూ, రైతులు, సబ్బండ కులాలు, సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలని ఆదివారం ఓ ప్రకటనలో ఆకాంక్షించారు.

# స్వీయ ప్రశంసలు ఆపాలి

(మొదటి పేజి తరువాయి)

సారించండి అని అన్నారు. తాను తప్ప మరెవరూ అలా చేయరని గొప్పలు చెప్పుకునే బదులు శత్రులపై దృష్టి పెట్టాలని, రాజకీయ విభేదాలకు అతీతంగా తాను చెబుతున్నానని అన్నారు. భారత సాయుధ దళాలకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతును పునరుద్ఘాటించారు. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని ప్రధాని గతంలో చేసిన వాఖ్యలను ఖర్గే విమర్శించారు. సాయుధ దళాలకు పూర్తి అధికారం ఇచ్చామని చెప్పే మోడీ, తానే అంతా చేశానని ఎందుకు చెప్పుకుంటున్నారని అన్నారు. గొప్పలు చెప్పకోవడం మంచిది కాదు అని అన్నారు. సున్నితమైన సమయాల్లో రాజకీయ సంయమనం అవసరం అని తెలిపారు. గతంలో భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో పాకిస్తాన్ పార్లమెంట్‌లో చూపిన సంయమనాన్ని ఉదహరిస్తూ భారత్-పాక్ మధ్య ఘర్షణలు చెలరేగినప్పుడు, దేశానికి వ్యతిరేకంగా ఏమీ మాట్లాడకూడదని పాకిస్తాన్ పార్లమెంటులో చర్చ జరిగిందని అన్నారు. సైన్యం ఉన్నంత వరకు అందరూ క్షేమమేనని, అందుకే తాము సాయుధ దళాలకు మద్దతు ఇస్తాము అన్నారు.

# మస్క్‌కు ట్రంప్ షాక్

(మొదటి పేజి తరువాయి)

నామినీని ప్రకటిస్తానని, ఆయన అంతరిక్షంలో అమెరికాను అగ్రస్థానంలో నిలుపుతారని చెప్పారు. అమెరికా అంతరిక్ష సంస్థ నాసాకు తదుపరి అధినేతగా ఐసాక్‌మాన్‌ను ఎంపిక చేసుకున్నానని గత డిసెంబరులో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన సమయంలో ట్రంప్ ప్రకటించారు. 42 సంవత్సరాల ఐసాక్‌మాన్‌కు మస్క్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2021లో మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ కంపెనీ నుండి ఐసాక్‌మాన్ తన తొలి ఛార్టర్డ్ విమానాన్ని కొనుగోలు చేసినప్పటి నుండి వీరిద్దరి మధ్య సంబంధాలు బలపడ్డాయి. ఐసాక్‌మాన్ క్రెడిట్‌కార్డ్ ప్రాసెసింగ్ కంపెనీ షిఫ్ట్4కు సీఈఓగా, వ్యవస్థాపకుడిగా కొనసాగుతున్నారు. ఆయన స్పేస్‌ఎక్స్ నుండి అనేక అంతరిక్ష నౌకలను కొనుగోలు చేశారు. తొలిసారి ప్రైవేటుగా అంతరిక్షంలో నడిచారు. స్పేస్‌ఎక్స్ కంపెనీకి నాసాతో విస్తృత కాంట్రాక్టులు ఉన్నాయి. కాగా సెనెట్‌కు చెందిన వాణిజ్య, శాస్త్ర, రవాణా కమిటీ ఏప్రిల్‌లో ఐసాక్‌మాన్ నామినేషన్‌ను ఆమోదించింది. దీనిపై త్వరలోనే సెనెట్‌లో పూర్తి స్థాయి ఓటింగ్ జరగాల్సి ఉంది. ఈ లోగానే ట్రంప్ ఆయన నామినేషన్‌ను వెనక్కి తీసుకున్నారు. ట్రంప్ నిర్ణయంపై మస్క్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 'ఇంతటి సమర్థుడు, మంచి మనసున్న మనిషి దొరకడం చాలా అరుదు' అని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మస్క్ ఇటీవలే ప్రభుత్వ సమర్థతా విభాగమైన డోజ్ నుండి తప్పుకున్న విషయం తెలిసిందే.

# పోలీసు సేవా పతకాలు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

(మొదటి పేజి తరువాయి)

16 మంది మహోన్నత సేవా పతకానికి అర్హులయ్యారు. శౌర్య పతకాన్ని అందుకున్నవారు తమ విధుల్లో అపూర్వ ధైర్యాన్ని ప్రదర్శించి ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టినవారుగా గుర్తింపు పొందారు. మహోన్నత సేవా పతకాన్ని అందుకున్న అధికారులు సుదీర్ఘ కాలంగా నిజాయితీ, నిబద్ధతతో సేవలందించారని పోలీసు శాఖ పేర్కొంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రతి ఏడాది అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు అధికారులకు ఈ సేవా పతకాలు ప్రదానం చేయడం పరంపరగా వస్తోంది.

# కేటీఆర్ యూకే పర్యటన సక్సెస్

(మొదటి పేజి తరువాయి)



ఆవిర్భావ వేడుకలు, బీఆర్‌ఎస్ రజతోత్సవాల్లో పాల్గొననున్నారు. లండన్‌లోని తెలంగాణ ప్రవాసులు, బీఆర్‌ఎస్ యూకే విభాగం నాయకులు, కార్యకర్తలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఐదురోజుల పాటు ఇంగ్లండ్‌లో కేటీఆర్ అనేక ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో సాధించిన ప్రగతిని గణాంకాలతో వివరించారు. బీఆర్‌ఎస్ ఎన్నారైలతో మమేకమయ్యారు. వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో వారి కీలకపాత్రను గుర్తుచేస్తూ అప్పటి అనుభూతులను పంచుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తిరోగమన విధానాలను ఎండగట్టాలని సూచించారు.

**ఎన్నారై నేతలతో సమావేశం**

మే 27న యూకేలో అడుగుపెట్టిన కేటీఆర్‌ను వివిధ రంగాల ఎన్నారై ప్రముఖులు కలిశారు. కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి కోసం సాగుతున్న పోరాటానికి అడుగడుగునా అండగా ఉంటామని ప్రకటించారు. ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా గుండె సంబంధ ఆపరేషన్ తర్వాత కోలుకుంటున్న బీఆర్‌ఎస్ ఎన్నారై నేత, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ అనిల్ కుర్మాచలం ఇంటికి వెళ్లి, ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటానని భరోసానిచ్చారు. 28న బీఆర్‌ఎస్ ఎన్నారై సెల్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ నేతలతో లండన్‌లో కేటీఆర్ సమావేశమయ్యారు. పార్టీ పటిష్టతకు చేస్తున్న కృషిని అభినందించారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. బీఆర్‌ఎస్ పదేండ్ల పాలనలో తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించారని ప్రశంసించారు. అక్కడి నేతల విజ్ఞప్తి మేరకు లండన్‌లో రజతోత్సవాలను నిర్వహించేందుకు సుముఖత వ్యక్తంచేశారు. అనంతరం యూకే తెలుగు బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు.

**బ్రిడ్జ్ ఇండియా సదస్సులో కీలకోపన్యాసం..**

మే 30న బ్రిడ్జ్ ఇండియా వీక్-25 సదస్సులో కేటీఆర్ చేసిన కీలకోపన్యాసం దేశవిదేశాల ప్రతినిధులను ఆకట్టుకున్నది. సుస్థిరమైన ఆర్థికాభివృద్ధితో ప్రపంచానికి తెలంగాణ దిక్సూచిగా నిలిచిన తీరును తనదైన శైలిలో వివరించారు. సంపద సృష్టించి పేదలకు పంచేవిషయంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలను క్లుప్తంగా తెలియజెప్పారు. అనంతరం వార్విక్ యూనివర్సిటీలో మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ లాంటి దిగ్గజ సంస్థలకు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సేవలు అందించే పీడీఎస్‌ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించారు. ప్రతిష్ఠాత్మక కంపెనీల్లో తెలంగాణ బిడ్డలు సేవలందించడం మనందరికీ గర్వకారణమని ప్రశంసించారు. బీఆర్‌ఎస్ సర్కారు అనుసరించిన అత్యుత్తమ పాలసీలతో పుణె, చెన్నయ్ తర్వాత హైదరాబాద్ ఆటోమోటివ్ హబ్‌గా మారిన తీరును వివరించారు. పెట్టుబడులు వెల్లువెత్తి తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు. యూకే పర్యటన విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. లండన్‌లో కార్యక్రమాలను ముగించుకున్న కేటీఆర్ అక్కడి నుంచి అమెరికాలోని డాలస్‌లో పార్టీ సోమవారం తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) నిర్వహించనున్న రజతోత్సవ సంబురాల సభకు బయల్దేరి వెళ్లారు.

## 2025 మే 2, శుక్రవారం తెలుగు పంచాంగం




మాసం -పక్షం
మాసం: వైశాఖమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
పంచమి: మే 1, ఉదయం 11:23 నుండి మే 2, ఉదయం 9:14 వరకు
షష్ఠి: మే 2, ఉదయం 9:15 నుండి మే 3, ఉదయం 7:52 వరకు
నక్షత్రం
ఆరుద్ర: మే 1, మధ్యాహ్నం 2:20 నుండి మే 2, మధ్యాహ్నం 1:04 వరకు
పునర్వసు: మే 2, మధ్యాహ్నం 1:04 నుండి మే 3, మధ్యాహ్నం 12:34 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:53
సూర్యాస్తమయం: సాయంత్రం 6:32
చంద్రోదయం -చంద్రాస్తమయం
చంద్రోదయం: ఉదయం 8:38
చంద్రాస్తమయం: రాత్రి 10:24
శుభ సమయాలు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:47 నుండి 12:38 వరకు
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 10:38 నుండి మధ్యాహ్నం 12:13 వరకు
యమగండం: మధ్యాహ్నం 3:23 నుండి సాయంత్రం 4:58 వరకు
గులిక కాలం: ఉదయం 7:28 నుండి 9:03 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 8:25 నుండి 9:15 వరకు
మధ్యాహ్నం 12:38 నుండి 1:29 వరకు
వర్జ్యం: రాత్రి 12:49 నుండి 2:23 వరకు

# వివిధ శుభకార్యలలో పాల్గొన్న బీజేపీ ఓబీసీ రాష్ట్ర నాయకులు

**-నారోజు కుమారస్వామి**





**హస్తినాపురం,జూన్ 01(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
హస్తినాపురం జడ్పీ రోడ్డు లో పూజ బాంక్వేట్ హాల్ లో తన క్లాస్ మెంట్ అయిన మామిడి వెంకట్ కుమారుడు కూతుర్ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది .అదే విదంగా మాల్ లో జేబీ కన్వెన్షన్ హాల్ లో మర్రిగూడ మండలం నరసింహ పురం గ్రామానికి చెందిన వడ్లకొండ శంకర్ యాదవ్ కూతుర్ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి ,బొడ్డు వెంకట్ , జయపాల్ రెడ్డి ,మాస శేఖర్ , ఈశ్వర్ ,కృష్ణ ,ఝానీ తిరుమలేష్ , పి వెంకట్,అమరేంధేర్,శివరాం ,లింగస్వామి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా భాస్కర్ రావు



**యాదాద్రి,జూన్ 01 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా భాస్కర్ రావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన గంగాధర్ రెండు నెలల క్రితం హెచ్ఎండీఏ కార్యదర్శిగా బదిలీ అవ్వగా అప్పటి నుంచి రెవెన్యూ కలెక్టర్ వీరారెడ్డి అదనపు బాధ్యతలను నిర్వహించారు. భాస్కరరావు గతంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి ఆర్డీవోగా, జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్‌గా, యాదగిరిగుట్ట ఆలయ ఈవోగా పనిచేశారు.

# మానసిక క్రమశిక్షణ - స్వీయ రక్షణ కోసం కరాటే

**- ఎస్సై మాధవ రెడ్డి**





**కల్వకుర్తి,జూన్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని నేతాజీ భవనంలో కరాటే ఫెడరేషన్ ఆఫ్ షోటోకాన్ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు ఇందులో 30 మంది విద్యార్థులు కలర్ అండ్ బ్రౌన్ బెల్ట్ సాధించగా నలుగురు డి.శివ గణేష్, జి.లోకేష్ , జి శ్రీరామ్ చరణ్, పి గురు నాయక్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బ్లాక్ బెల్ట్ సాధించడం జరిగింది స్థానిక కరాటే మాస్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ తాజుద్దీన్ మాస్టర్ ఎగ్జామినర్ గా వ్యవహరించడం జరిగింది ఈ కార్యక్రమానికి సర్టిఫికెట్ అండ్ బెల్ట్ అవార్డింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సై మాధవ రెడ్డి మాట్లాడుతూ మీరు కరాటే నేర్చుకోవడం వలన శారీరకంగా మానసికంగా బలంగా దృఢంగా ఉండడమే కాకుండా సెల్ఫ్ డిఫెన్స్ కి ఎంతగానో ఉపయోగపడుతుందని కరాటే ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు చక్కటి క్రమశిక్షణ అలవాటు పడుతుందని ఇప్పుడు నేర్చుకున్న ఈ కరాటే లోనే మెలుకువలు భవిష్యత్తులో ఏదో ఒక సందర్భంలో ఖచ్చితంగా ఉపయోగపడుతుది అని అన్నారు విద్యార్థిని విద్యార్థులకు బెల్ట్ మరియు సర్టిఫికెట్స్ అందజేశారు ఈ కార్యక్రమం లో బ్లాక్ బెల్ట్ నిరూప్ కుమార్, నందు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన అంబలి కేంద్రానికి అపూర్వ ఆధారణ

**ప్రోగ్రాం చైర్మన్ మాజీ గవర్నర్ జి చెన్నకిషన్ రెడ్డి**



**కడ్తాల్, జూన్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఫిబ్రవరి 12న లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ డి కోటేశ్వరరావు ప్రారంభించిన అంబలి కేంద్రానికి అపూర్వ ఆదరణ అనుహ్య స్పందన లభించిందని ప్రోగ్రాం చైర్మన్ జి చెన్నకిషన్ రెడ్డి అన్నారు. అంబలి కేంద్రం పిబ్రవరి 12 నుండి జూన్ 12 వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ అంబలి కేంద్రానికి రాజకీయ నాయకుల నుంచి అధికారుల నుంచి మంచి ఆదరణ లభించిందని ఆయన తెలిపారు. ప్రతిరోజు 400 మందికి అంబలి అందజేసినట్లు 120 రోజులుగా నిర్విరాణంగా కొనసాగుతుందని పిఆర్ఓ పాషా, ప్రోగ్రాం చైర్మన్ జి చెన్న కిషన్ రెడ్డి ఆయన తెలిపారు. రాగి జావా అంబలి త్రాగడం వలన విటమిన్ సి లభిస్తుందని ఆయన తెలిపారు. బస్టాండ్ ప్రయాణికులకు గాని బాటసారిలకు గాని రహదారులపై చిరు వ్యాపారులు చేసుకునే వారికి అంబలి కేంద్రం ఎంతో సహకరిస్తుందనిఆయన తెలిపారు. ఈ అంబలి కేంద్రానికి సహకరించిన లైన్స్ క్లబ్ సభ్యులందరికీ మరియు కడ్తాల్ పట్టణ ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు.


# సమాజ సేవ చేయడం మా ప్రయాణం

**-నేలతల్లి, వ్యవస్థాపకులు చంటి**



**కడ్తాల్, జూన్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
8వ తరగతిలో ఉన్నప్పుడు జూన్ 1న నేలతల్లితో నాప్రయాణం ప్రారంభమైంది. 8 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా నేలతల్లి సభ్యులు జయేంద్ర ముఖేష్ సిద్దు రాజేజ్, సుఫియాన్, స్వాత్విక, హరణి, హర్షవర్ధని, అందరూ కలిసి భవిష్యత్తు పలు సేవా కార్యక్రమా లు చేయాలని వారు నిర్ణయించారు. ఒక వ్యక్తి నుండి నేడు 1500 మంది సభ్యులతో కలిసి అనేక సేవ కార్యక్రమాలు, కొనసాగిస్తున్న చంటి తెలిపారు. పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కలు నాటడం, పేదవారికి అనాథలకు, వృద్ధులకు, ఆహారం అందించడం, పర్యావరణ కాపాడుకోవడం మన అందరి బాధ్యతని వారన్నారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలి పర్యావరణాన్ని పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని చంటి తెలిపారు. జరిగింది అని చంటి తెలిపారు. మేము చేసే పలు సేవా కార్యక్రమాలకు సాయి సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పద్మశ్రీ పురస్కార గ్రహీత మంద కృష్ణ మాదిగ



**హైదరాబాద్, జూన్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశాడు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకున్న సందర్భంగా, తన ఆనందాన్ని ముఖ్యమంత్రితో పంచుకున్నాడు. సామాజిక న్యాయ సాధనలో మంద కృష్ణ మాదిగ చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి ప్రశంసిస్తూ, ఈ పురస్కారం దళిత, పీడిత వర్గాలకు గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. వరంగల్‌లో జరిగిన ఘన స్వాగత కార్యక్రమంలో ప్రజలు, కుల సంఘాల ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు విశేషంగా పాల్గొని సన్మానించారు. పద్మశ్రీ తనపై మరింత బాధ్యతను పెంచిందని, సమాజానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు. ఈ అరుదైన గౌరవాన్ని ప్రజలందరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

# భగవద్గీత.. ఆయనే విజేత..

**-18 అధ్యాయాలు.. 700 శ్లోకాలు..**
**-అలవోకగా ఆలపించిన షాద్ నగర్ వాసి ప్యారసాని రాములు..**
**-విశాఖ జిల్లాలో జరిగిన పోటీల్లో బంగారు పతకం..**



**షాద్ నగర్, జూన్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హిందూ జాతికి ధర్మాధర్మ విచక్షణను నేర్పే పవిత్ర గ్రంధం.. పద్యాల మకరందం భగవద్గీత.. అలాంటి గీతలో 18 అధ్యాయాలను, 700 పద్యాలను అలవోకగా ఆలపించి అలరించాడు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జరిగిన పోటీలో విజేతగా నిలిచి బంగారు పతకాన్ని సాధించాడు. అతని పేరు ప్యారసాని రాములు. లర్న్ గీత అనే ఆన్లైన్ ప్రోగ్రాంలో చేరి భగవద్గీతలోని ఈ అధ్యాయాలను కంఠస్థం చేసిన ఆయన విశాఖపట్నంలో ఏర్పాటుచేసిన గీతా మైత్రి మిలన్ కార్యక్రమంలో పాల్గొని విజేతగా నిలిచారు. రెండు తెలుగు రాష్ట్రాలకు జరిగిన ఈ పోటీలలో షాద్ నగర్ పట్టణం నుంచి ప్రాతినిధ్యం వహించి విజేతగా నిలిచిన ఆయన తెలంగాణ పేరును నిలబెట్టారు. ఆదివారం అక్కడ జరిగిన కార్యక్రమంలో గీతా విశారద డాక్టర్ ఆమా గోయల్ చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని, సత్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలి అధ్యక్షుడు టి స్వరాజ్ బాబు, కార్యదర్శి నక్క నర్సింలు ఇతర సభ్యులు ఆయనను అభినందించారు..

# బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావుకు ఘన స్వాగతం

**ఘనంగా స్వాగతించిన షాద్ నగర్ పట్టణ బిఆర్ఎస్ నాయకులు**



**కేశంపేట, జూన్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు మహబూబ్నగర్ జిల్లా రాజాపూర్ మండల్, అంజన్న తండా మాజీ జడ్పిటిసి మోహన్ నాయక్ విందు ఆహ్వాన మేరకు వెళుతున్న సమయంలో కేశంపేట్ రోడ్డు చౌరస్తాలో షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి సన్మానించారు.ఇందులో మాజీ మున్సిపాలిటీ వై చైర్మన్ నటరాజ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ నాయక్, మాజీ జెడ్పిటిసి వైస్ చైర్మన్ ఈట గణేష్, ఉప్పర గడ్డ తాండ మాజీ సర్పంచ్ చందు నాయక్, ఎస్సీ సెల్ సెక్రటరీ నర్సింగ్ రావు, బీసీ సెల్ నాయకులు విజయ్, లక్ష్మన్ నాయక్, చౌదర్ గూడా మండల్ టిఆర్ఎస్ నాయకులు మోతిలాల్ నాయక్, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

**– సత్తు వెంకటరమణారెడ్డి**



**ఇబ్రహీంపట్నం,జూన్ 01 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని సత్తు వెంకటరమణారెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి తెలిపారు. ఉదయం 9.00 గంటలకు ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా అద్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఈ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని, బిఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. కావున తెలంగాణ ఉద్యమకారులు , బిఆర్ఎస్ పార్టీ ప్రజప్రతినిధులు , కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# నేడు తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలు



**మాడుగుల, జూన్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మాడుగుల మండల కుబ్య తండా గ్రామపంచాయతీ పరిధిలో నేడు ఉదయం 8:30 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. గ్రామ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, గ్రామ స్కూల్ స్టాఫ్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, అన్ని శాఖల అధికారులు హాజరుకానున్నారు. తెలంగాణ అవిర్భావ దినోత్సవాన్ని విజయప్రదం చేయాలనిలి గ్రామ లిస్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శిలి కోరారు.

# ఎంపీ మల్లుకు ఘన స్వాగతం





**ఆమనగల్లు ,జూన్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవికి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా నియమితులై ఢిల్లీ నుండి హైదరాబాద్ కు చేరుకున్న మల్లు రవికి శంషాబాద్ లో కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు బ్యాండ్ వాయిద్యాలతో ఎదురేగి స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించి అభినందించారు. తనకు స్వాగతం పలకడానికి వచ్చిన పార్టీ శ్రేణులను మల్లురవి పేరుపేరునా పలకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర,జిల్లా ,మండల నాయకులు అయి ళ్ల శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, యాట నరసింహ, గుర్రం కేశవులు, గూడూరు భాస్కర్ రెడ్డి, మంగ్లీ రాములు, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చేగురు వెంకటేష్, బీచ్య నాయక్, జగన్ ,ఫరీద్, ఖాదర్, రవీందర్ నాయక్, చంద్రు నాయక్, పర్వత్ రెడ్డి, మోతిలాల్, దోకూరు ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నాజర్, బద్ది వెంకటేష్, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వర్ధూరు కూర్మ, గొల్ల సంఘం నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవం

**– అధ్యక్షులుగా కాదురి శ్రీనివాస్**
**– ఉపాధ్యక్షులుగా నోముల రమేష్**



**మోటకొండూరు,జూన్ 01 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)** గొల్ల, కురుమ సంఘం నూతన కమిటీ ఆదివారం మండలం లోని వర్ధూర్ గ్రామంలో నిర్వహించారు ఈ కమిటీలో అధ్యక్షులుగా కాదురి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నోముల రమేష్, ప్రధాన కార్యదర్శిగా కర్రే శ్రీనివాస్, కోశాదాకారిగా చౌట ఏసుకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో పెద్దకుర్మ, పెద్ద గొల్ల, పూజారి మరియు కుల పెద్దలు కుల సభ్యులు పాల్గొన్నారు.

# నేడు కడ్తాల్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**– నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్ బాబా**

**కడ్తాల్, జూన్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ రాష్ట్రం 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, కడ్తాల్ మండల కేంద్రంలో మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8:30 గంటలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ, 9:30 గంటలకు పార్టీ జెండా ఆవిష్కరణ జరగనుంది. అనంతరం తెలంగాణ తల్లి సోనియమ్మ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించనున్నాం. ఈ ప్రత్యేక సందర్భంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై వేడుకను పురస్కరించనున్నారు. పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, నాయకులు, అభిమానులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఇమ్రాన్ బాబా కోరారు.

## స్నేహితుడి కుటుంబానికి రూ.70 వేలు ఆర్ధిక సాయం

**జూన్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్) మేడ్చల్ జిల్లా** : చదువుకోవడం, ఆడుకోవడం చిన్ననాటి మధురస్మృతులు నెమరువేసుకోవడమే కాదు అవసరకాలంలో అండగా నిలివడమే నిజమైన స్నేహం అని ఆ విద్యార్థులు నిరూపించారు. శామీర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000వ విద్యా సంవత్సరం 10వ తరగతికి చెందిన మహిపాల్‌రెడ్డి అకాల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తన చిన్ననాటి స్నేహితులైన క్లాస్‌మేట్స్ మహిపాల్‌రెడ్డి కుటుంబానికి అండగా నిలిచారు. రూ.70 వేలు అందజేసి ఆర్థిక తోడ్పాటునందించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు వచ్చిన తాము ఉన్నామనే భరోసా కల్పించారు.

# పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.
అన్నివేళలా మీతో పాటు ఉంటుంది
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# సాగర్ "X" రోడ్ వద్ద సీఎ రాజు కార్యాలయం ప్రారంభం





**కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**హైదరాబాద్, జూన్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)** సాగర్ X రోడ్ వద్ద నెలకొల్పిన తన స్వంత కార్యాలయాన్ని యువ వ్యాపారవేత్త సీఎ రాజు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఆకుల శ్రీవాణి అధికారికంగా కార్యాలయాన్ని ప్రారంభించారు. వృత్తిపరంగా ఎనిమిదేళ్లపాటు భాగస్వామ్య సంస్థలో పని చేసిన అనుభవంతో, స్వయం ప్రతిష్ఠితంగా అడుగులు వేసిన రాజు తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలని సంకల్పించారని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. తక్కువ వనరులతో, దిగువ మధ్యతరగతి వర్గానికి చెందిన ఒక యువకుడిగా ఎన్నో ఆర్థిక కష్టాలను అధిగమించి ఉన్నత విద్యను పూర్తి చేసిన రాజు, ఇప్పుడు స్వంత కార్యాలయాన్ని ప్రారంభించి ముందడుగు వేశారు. కార్యక్రమానికి హాజరైన అతిథులు రాజును అభినందిస్తూ, ఆయన ప్రయత్నం యువతకు స్ఫూర్తిదాయకమని ప్రశంసలు కురిపించారు. ప్రారంభోత్సవ సందర్భంగా పలువురు ప్రముఖులు, రాజు సన్నిహితులు, మిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తమ కుమారుడు సాధించిన విజయంపై రాజు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## శుభకార్యంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**కొండమల్లెపల్లి, జూన్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** చిలకమర్రి ప్రేమ్ గార్డెన్ లో జరిగిన కొండమల్లెపల్లి పట్టణానికి చెందిన మండల మల్లేష్ కుమార్తె నాగలక్ష్మి - సంజీవ్ ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని కాబోయే నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా తొట్టెల ఊరేగింపు



**మేడ్చల్ జిల్లా జూన్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : కట్టమైసమ్మ జాతర పురస్కరించుకొని అలియాబాద్ గ్రామంలో ఆదివారం తొట్టెల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ పెద్దలు, యువకులు పోతరాజుల వేరంగాల మద్య అట పాటలతో ఊరేగింపులో పాల్గొన్నారు. సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, రంగం, భవిష్యవాణి, సర్వ గంప, గంగ తెప్ప వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఆర్కే సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థికి సన్మానం



**దేవరకొండ, జూన్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)** దేవరకొండలో కరాటే మాస్టర్ శ్రీను నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ కరాటే శిక్షణ శిబిరాన్ని అభినందిస్తూ, ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్లో ద్వితీయ స్థానం సాధించిన శివ రామకృష్ణను RK సేవా ఫౌండేషన్ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు పున్న రామకృష్ణ, మాస్టర్ శ్రీను సేవలను ప్రశంసిస్తూ, ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో అవసరం, ముఖ్యంగా అమ్మాయిలకు ఇదొక గొప్ప ఆయుధమని పేర్కొన్నారు. కరాటే ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం పాటు, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వివరించారు. Rk సేవా ఫౌండేషన్ ఎప్పుడూ ప్రతిభావంతులైన యువతకు అండగా ఉంటుందని, వారి అభివృద్ధికి తోడ్పాటునందించడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు, పండ్లను అందజేశారు. Md. అన్వార్, పొట్ట విజయ్ కుమార్, Md. మాకబుల్, రాజా, మల్లేష్, మాస్టర్ జగన్, తొంగరి ప్రతాప్, గుండాల వెంకట్, మాజీ సర్పంచ్ రామకృష్ణ, కబడ్డీ కోచ్ చరణ్, కడారి అమరేష్ తదితరులు హాజరయ్యారు.

# అంగరంగ వైభవంగా, కన్నుల పండుగ గా శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ వార్షికోత్సవ వేడుకలు...





**-వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్.**
**-సనాతన ధర్మం ఒక సమగ్రమైన జీవన విధానం.. శాశ్వతమైన ధర్మం...**
**- హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి**





**కరీంనగర్, జూన్ 1( నీలగిరి ఎక్స్ ప్రెస్):** కరీంనగర్ పట్టణంలోని మహిమాన్విత శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ (15 వ) వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రోజున కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా జరిగాయి. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వార్షికోత్సవ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ భారతి స్వామి వారి కరకమలములచే ఉదయం శ్రీలక్ష్మీ గణపతి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు పంచామృతాభిషేకం చేయగా, అర్చకులు స్వస్తి పుణ్య హవచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతో భద్ర మండలం, లక్ష్మీ గణపతి హెూమము, రుద్ర సహిత చండీ హెూమము, పూర్ణాహుతి, మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలకు హాజరైన సమస్త భక్తులను ఉద్దేశించి జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి మాట్లాడుతూ, సనాతన ధర్మం ఒక సమగ్రమైన జీవన విధానమని, దీనిలో సత్యం, ధర్మం , సేవ, త్యాగం, ప్రేమ వంటి సద్గుణాలు ఉన్నాయని, ఈ ధర్మాన్ని ఆచరించడం ద్వారా , మనం మంచి జీవితాన్ని గడపగలుగుతామని, సమాజానికి ఉపయోగపడతామని శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి అన్నారు. సనాతన ధర్మమే శాశ్వతమైన ధర్మమన్నారు. సనాతన ధర్మాన్ని ఆచరించడం అంటే మనం ప్రతిరోజు సద్గుణాలను మన జీవితంలోకి తీసుకురావడం లాంటిదన్నారు. మనం సత్యం మాట్లాడాలి, ధర్మం పాటించాలి, సమాజానికి సేవ చేయాలి, త్యాగం చేయాలి, ప్రేమతో ఉండాలన్నారు. సనాతన ధర్మం గొప్పతనం ఏమిటంటే అది ఒక శాశ్వతమైన సత్యాన్ని ప్రతిబింబించే ధర్మమన్నారు. సనాతన ధర్మం అన్ని మతాలు, సాంప్రదాయాల కంటే గొప్పదని పేర్కొన్నారు. సనాతన ధర్మం కేవలం నమ్మకం కాదు ఒక జీవన విధానం అని తెలిపారు. నేటితరం తల్లిదండ్రులను గౌరవించాలని, దేవాలయాలను సందర్శించాలని, సన్మార్గంలో నడవాలని, ధర్మాన్ని రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మాజీ మేయర్ వై. సునీల్ రావు, మాజీ కార్పొరేటర్ బండ సుమ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.


**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది

**- హరీష్ రావు.**



**గజ్వేల్, జూన్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)** బిఅర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లి వస్తూ ప్రమాదవశాత్తూ చనిపోయిన వర్గల్ మండలం తునికిమక్త గ్రామానికి చెందిన కనకయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందచేసి, కుటుంబానికి అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందని హరీష్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ కార్పోరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మరియు నాయకులు పాల్గొన్నారు.


# వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**-ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం**
**-వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.**



**వనపర్తి,జూన్ 01 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, జూన్ 01 నుండి 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని ఆయన పేర్కొన్నారు.. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

# వెంకమ్మగూడలో ఎమ్మెల్యే, మాజీ ఎంపీటీసీ కోడిచెర్ల రవీందర్ రెడ్డికి ఘన సన్మానం



**షాద్ నగర్, జూన్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో భాగంగా నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డిలను ఉమ్మడి మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్ నేతృత్వంలో వెంకమ్మగూడ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే శ్రీను ఆదివారం ఘనంగా స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యేను, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డిలను శాలువ వేసి ఘనంగా సన్మానించారు.

# విశ్వకర్మ పథకం పరికరాల పంపిణీ

**- పోస్ట్ ఆఫీస్ ద్వారా నేరుగా లబ్ధిదారుల వద్దకు**
**- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**



**ఆమనగల్లు, మే 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద వడ్డెర వర్గానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు వృత్తి అభివృద్ధికి అవసరమైన పరికరాలను పంపిణీ చేశారు. మిడిల్‌మెన్ వ్యవస్థకు తావు లేకుండా కేంద్ర పోస్ట్ ఆఫీస్ ద్వారా నేరుగా లబ్ధిదారుల వద్దకు పరికరాలు చేరేలా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమనగల్లు మండలం, మున్సిపాలిటీ పరిధిలో ఎంపికైన లబ్ధిదారులకు రాళ్లు పగలగొట్టి కడీలు, రాళ్లు తొలగించే మిషన్లను అందించారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి చేతుల మీదుగా పరికరాలను పంపిణీ చేశారు. 'లబ్ధిదారుల చెంతకే నేరుగా లబ్ధి చేరాల్సిందేనన్నదే ప్రధానమంత్రికి ప్రధాన ధ్యేయం" అని ఆయన అన్నారు. వడ్డెర కుటుంబాలకు చెందిన 12 కుటుంబాలకు ఈ పరికరాలు అందాయి. కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు, నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమంగల్ మున్సిపాలిటీ నుంచి కర్నాటి విక్రమ్ రెడ్డి, ఆమనగల్లు మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్, జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యుడు చెక్కల లక్ష్మణ్, కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ నరసింహా, మాజీ కౌన్సిలర్ కృష్ణ యాదవ్, బీజేవైఎం పార్లమెంట్ కో కన్వీనర్ రవి రాథోడ్, సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, మండల బీజేవైఎం అధ్యక్షుడు శ్రీనివాస్, గిరిజన యువజన నాయకుడు నరేందర్ రాథోడ్, ఎర్రవోలు మహేష్, భగవాన్ రెడ్డి, శేఖర్, సీతారాం నాయక్, జంగయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక

సోమవారం జూన్ 2 మే 2025

# కరెంట్ షాక్ తగిలి ఆవు మృతి..

**-లింగారెడ్డి గూడా లో ఘటన**



**ఫరూఖ్ నగర్, జూన్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : ఫరూఖ్ నగర్ మండలం లోని లింగారెడ్డి గూడ గ్రామంలో ఈరోజు సాయంత్రం ఐదు గంటల సమయంలో మేత మేస్తూ పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ కి తగిలి ఆవు మృతి చెందింది లింగారెడ్డి గూడ గ్రామానికి చెందిన బి. నర్సింలు చెందిన ఆవు మేత మేస్తూ పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి వెళ్లి మృతి చెందడంతో తను ఎంతో ఇష్టపడి లేక దూడ వయసులో నుండి ఇంత పెద్దదిగా అయ్యేంతవరకు సాకుకుంటూ వచ్చాను ఇలా మృత్యువాత పడడంతో రైతు నరసింహులు కన్నీరు మున్నేరు అయ్యాడు దాదాపు 35 వేల రూపాయలు నష్టం వాటిల్లిందంటూ ఆవేదన వ్యక్తం చేశాడు.

# నకిలీ పత్తి విత్తనాల విక్రేత అరెస్ట్:

**-300 కిలోల నిషేధిత విత్తనాలు స్వాధీనం...**



**షాద్ నగర్, జూన్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)** షాద్ నగర్ పరిగి రోడ్డులోని బకర్మన్ గార్డెన్ సమీపంలో నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న ఒక వ్యక్తిని ఎస్ ఓ టి పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఆదివారం మధ్యాహ్నం పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు తనిఖీలు నిర్వహించగా ఏపీ 03 బిఎల్ 5204 నంబరు గల హెూండా మొబిలియో వాహనంలో 300 కిలోల నిషేధిత పత్తి విత్తనాలు లభ్యమయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా అమరావతి మండలానికి చెందిన వీర వసంతరావు, ఎన్టీఆర్ జిల్లా చంద్రలపాడు గ్రామ నివాసి అయిన జంపాని నాగేశ్వర్ రావుతో కలిసి ఈ నిషేధిత విత్తనాలను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. పరిగి పట్టణంలో నివాసం ఉంటున్న జంపాని నాగేశ్వర్ రావు, వికారాబాద్ మండలం ధ్యాచెర్ల గ్రామంలో పొలం కౌలుకు తీసుకుని, దానిని సాకుగా చూపి పక్క రైతులకు నిషేధిత పత్తి విత్తనాలను విక్రయించేందుకు ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు. షాద్ నగర్ పరిగి రోడ్డులోని బకర్మన్ గార్డెన్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ముగ్గురు రైతులకు ఈ విత్తనాలను విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో షాద్ నగర్ ఇన్‌చార్జ్ ఏడీఏ అగ్రికల్చర్ నిశాంత్ కుమార్, ఫరూక్‌నగర్ వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్ కుమార్, ఎస్.ఐ. శరత్, మేడ్చల్ ఎస్వోటీ ఎస్.ఐ. ధనుంజయ పాల్గొన్నారు. రైతులు ఇలాంటి నకిలీ విత్తనాలతో మోసపోవద్దని, జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు...

# ఆర్యవైశ్యుల ఐక్యతకు కృషి..

**-ఆర్యవైశ్య సంఘం వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము**



**వనపర్తి,జూన్ 01( నీలగిరి ఎక్స్‌ప్రెస్** ఆర్యవైశ్య సంఘం వనపర్తి పట్టణ అధ్యక్షుడిగా బచ్చు రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థి పోటీ నుంచి తప్పుకోవడంతో ఏకైక అభ్యర్థిగా మిగిలిన బచ్చు రామును ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రతినిధులు వెల్లడించారు.బచ్చు రాము మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా చేస్తున్న సేవలకు గౌరవం దక్కిందని అన్నారు ఆర్య వైశ్యుల ఐక్యతకు కృషి చేస్తూ ఆర్యవైశ్యులకు అందుబాటులో ఉంటూ సహకారాలు అందిస్తానని తెలిపారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బచ్చు రామును పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గోనూరు వెంకటస్వామి, వీరయ్య గుప్తా, నాగబంది యాదగిరి, మారం బాలీశ్వరయ్య, సంబు వెంకటేష్, పూరి బాలరాజ్, దేవరాజ్, బచ్చు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎంకెఈడబ్ల్యూఏ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు హాజరైన రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్...



**నిజామాబాద్, జూన్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నిజామాబాదు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మున్నూరుకాపు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. 100 మంది విద్యార్థిని విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు మరియు టిఎంకెఈడబ్ల్యూఏ సభ్యులు మొత్తం 400 వందలకు పైగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రతిభా పురస్కారాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రోత్సాహించడం, భవిష్యత్ లో గొప్ప అవకాశాలు పొందడానికి ప్రోత్సాహం కల్పిస్తున్న నిజామాబాదు టిఎంకెఈడబ్ల్యూఏ జిల్లా శాఖను అభినందించారు. ఇది ఇలా ఉండగా రాష్ట్ర కమిటీకి, జిల్లా కార్యవర్గంకు, హాజరైన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

# పదేండ్లలో కేసీఆర్ తెలంగాణను నిలబెడితే రేవంత్ రెడ్డి పడగొట్టిండు





**- హరీష్ రావు**

**గజ్వేల్, జూన్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)** గజ్వేల్ నియోజకవర్గం తీగుల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావు. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు, అందాల పోటీల నిర్వహణలో వైఫల్యంతో రాష్ట్రానికి తెచ్చిన మచ్చ పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన హరీష్ రావు. కేసీఆర్ ఉన్నపుడు కరెంట్ కష్టాలు లేవు. రేవంత్ రెడ్డి రాగానే కేసీఆర్ కిట్టు బంద్ అయ్యింది. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనే పాత రోజుల పరిస్థితి వచ్చింది అని అన్నారు. రేవంత్ రెడ్డి పూటకో వేశం, పూటకో మాట తప్ప పని చేయడు. దేవుడి మీద ఒట్టేసి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి. రుణమాఫీ విషయంలో దేవుణ్ని, ప్రజలను మోసం చేసిండు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కల్లబొల్లి మాటలు చెప్పడం, అధికారంలోకి వచ్చాక ప్రజల్ని మోసం చేయడం. పింఛన్లు 4వేలు అన్నడు, 15వేల రైతు బంధు అన్నడు, పెండ్లి చేసుకుంటే తులం బంగారం అన్నడు, ఆడోళ్లకు నెలకు 2500 ఇస్తమన్నడు నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిండు. ఆశపడ్డందుకు బాధ పడే పరిస్థితి వచ్చింది. జన్మల కాంగ్రెస్ కు ఓటు వేయద్దని అంటున్నరు అని అన్నారు. రేవంత్ రెడ్డి నిజస్వరూపం మూడు నాలుగు నెలల్లోనే బయట పడింది మాటలు ఎక్కువ చేతలు తక్కువ. అందాల పోటీలు పెడితే రైతులకు ఏం వస్తుంది. జనుము, జీలుగు విత్తనాలు ఇవ్వమంటే చేత గాదు కేసీఆర్ ఉండగా 1100 సంచి ఉంటే, 2700 చేసిండు. జనుము, జీలుగు విత్తనాలు కూడా సరఫరా చేయలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వం అని అన్నారు. 200 కోట్లు పెట్టి అందాల పోటీలు పెడితే ఎవరి కడుపు నిండింది, అణా పైసా అయినా సాయం జరిగిందా అని ప్రశ్నించారు. ఒక్క సారి కూడా ధాన్యం కొనుగోళ్లు చూసేది లేదా, జనుము జీలుగు విత్తనాలు ఉన్నయా లేవా చూసేది లేదా అని ప్రశ్నించారు. అనుచితంగా ప్రవర్తించి రాష్ట్ర, దేశ గౌరవాన్ని దెబ్బ తీసారు కాంగ్రెస్ నాయకులు అని అన్నారు. మన రాష్ట్రానికి మచ్చ తెచ్చిండు రేవండ్ రెడ్డి అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 200 కోట్లు ఖర్చు పెట్టి చూసే సోకు ఉంటే చూసినవు తప్ప ప్రజలకు చేసిందేం లేదు. ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నరు అని అన్నారు. సన్నాలు కొంటే ఇప్పటికీ ఒక్క రూపాయి బోనస్ రాలేదు. పదేండ్లలో కేసీఆర్ నిలబెడితే, రేవంత్ రెడ్డి ఏడాదిన్నరలో పడగొట్టిండు అని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికే ఇస్తున్నరు. దళిత బంధు బంద్, ఎస్సీ కార్పొరేషన్ బంద్, ముస్లింలకు ఇచ్చేది బంద్, బీసీలకు ఇచ్చేది బంద్ పెట్టారు. కేసీఆర్ అందరికి ఇస్తే, కాంగ్రెస్ వారి కార్యకర్తలకే పథకాలు ఇస్తున్నది అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం




**కల్వకుర్తి, జూన్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)** సంజాపూర్ గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లేపల్లి జగన్,జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ గోరెటి శ్రీను,రేష్మ బేగం, పుస్తకాల రాహుల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆంజనేయులు, లక్ష్మయ్య,గ్రామ వాసులు బక్కయ్య, మల్లేష్, నిరంజన్, బాలస్వామి, రామకృష్ణ, శ్రీను, వెంకటేష్, బ్రలం, యూసఫ్, పెంటయ్య, బాలయ్య, పరంధాములు తదితరులు పాల్గొన్నారు.

# నగరగడ్డ మాజీ సర్పంచిని పరామర్శించిన సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి.



**వెల్దండ,జూన్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వెల్దండ మండల పరిధిలోని నగరగడ్డ తండా మాజీ సర్పంచ్ రాత్లావత్ దశరథ్ నాయక్ తండ్రి మోత్యా నాయక్, అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క సీఈవో సింకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి నగరగడ్డ తండాలో దశరత్ నాయక్ వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు లాలూ నాయక్,లోకి లాల్, మురళి, నార్యమధు, శ్రీనులతో పాటు మాజీ సర్పంచ్ పంతులు నాయక్, సీనియర్ నాయకులు వెంకటయ్య నాయక్, శీను నాయక్ ,రమేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొననున్నఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**వెల్దండ, జూన్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు, వెల్దండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఉదయం 8:45 గంటలకు జాతీయ పతాకావిష్కరణ నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొననున్నాడు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులుభారీగా హాజరవనున్నారు. ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు మోతీలా నాయక్ విజ్ఞప్తి చేశాడు.

# ఫతేపూర్ మైసమ్మ అటవీ ప్రాంతంలో బొలెరో దగ్ధం



**మహబూబ్ నగర్,జూన్ 1 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** మహబూబ్నగర్ పట్టణ పరిధిలోని మహబూబ్నగర్- నవాపేట రహదారిపై ఫతేపూర్ మైసమ్మ అటవీ ప్రాంతంలో ఆదివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బొలెరో వాహనం పూర్తిగా దగ్ధమైంది. వివరాల్లోకి వెళ్తే నారాయణపేట జిల్లా కోస్గి మండలం ముశిఫా గ్రామానికి చెందిన వారు ముక్కులు తీర్చుకోవడానికి మైసమ్మ వారి మొక్కలు తీర్చుకునేందుకు వెళు ండగా అగ్నిప్రమాదం సంబంధించింది నది.అని మహబూబ్నగర్ అగ్నిమాపక శాఖ హెచ్ సి ఓ మల్లికార్జున్ తెలిపారు.